# మొదట సామంతులు.. తర్వాత స్వతంత్రులు

- కాకతీయులు మొదట రాష్ట్రకూటులకు, తర్వాత కళ్యాణి చాళుక్యులకు సామంతులుగా పనిచేశారు.
- తొలి కాకతీయులు జైనులు. దీనికి కారణం వారి సార్వభౌములైన రాష్ట్రకూటులు, కళ్యాణి చాళుక్యులు జైన మతస్థులు కావడం.
- బయ్యారం చెరువు శాసనం ప్రకారం కాకతీయులు రాష్ట్రకూటుల సామంతులుగా ఉండి గరుడ చిహ్నాన్ని రాజ లాంఛనంగా స్వీకరించారు.
- తొలి కాకతీయుల్లో కాకర్త్యగుండ్యన రాష్ట్రకూట సేనానిగా, సామంతుడిగా ఉండి కొరవి ప్రాంతాన్ని పాలించాడు.
- రాష్ట్రకూటుల తర్వాత కాకతీయులు కళ్యాణి చాళుక్యులకు సామంతులుగా ఉండి అనుమకొండ విషయాన్ని పాలించారు.
- కళ్యాణి చాళుక్యుల నుంచి కాకతీయులు వరాహం చిహ్నాన్ని తమ రాజలాంఛనంగా స్వీకరించారు.
- కాకతీయులు- రాజకీయ చరిత్ర

### కాకతీయ ముఖ్య పాలకులు

1) కాకర్త్య గుండ్యన
2) మొదటి బేతరాజు
3) మొదటి ప్రోలరాజు
4) 2వ బేతరాజు
5) దుర్గరాజు
6) 2వ ప్రోలరాజు
7) రుద్రదేవుడు
8) మహాదేవుడు
9) గణపతిదేవుడు
10) రుద్రమదేవి
11) ప్రతాపరుద్రుడు

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

### కాకర్త్య గుండ్యన

- కాకతీయ వంశ ప్రథమ చారిత్రక మూల పురుషుడు. మాగల్లు శాసనంలో చెప్పిన రాష్ట్ర కూట 3వ కృష్ణుడి సేనాని.
- రాష్ట్రకూటులకు సామంతుడిగా కొరవి ప్రాంతాన్ని పాలించాడు.
- ఇతని కుమారుడు మొదటి బేతరాజు

### మొదటి బేతరాజు

- ఇతడు వేయించిన కాజీపేట శాసనం ప్రకారం కాకతీయ రాజుల్లో ప్రథముడు.
- ఇతని బిరుదు కాకతీపురాధినాథ
- కళ్యాణి చాళుక్యులకు సామంతుడు. వీరి శత్రువులైన ముదిగొండ చాళుక్యులు మొదటి బేతరాజుపై దాడి చేయగా, విరియాల కుటుంబానికి చెందిన ఎర్రభూపతి అతని భార్య కామసాని వారిని ఓడించి తరిమివేశారని గూడూరు శాసనం తెలియజేస్తుంది.

### మొదటి ప్రోలరాజు

- మొదటి బేతరాజు కుమారుడు
- ఇతని బిరుదులు కాకతి వల్లభ, అరిగజకేసరి
- హనుమకొండలో కేసరి చెరువును తవ్వించాడు.
- కళ్యాణి చాళుక్య మొదటి సోమేశ్వరుడి సామంతుడు.
- కాజీపేట, పిల్లలమర్రి, పాలంపేట శాసనాలు ఇతని ఘన కార్యాలను పేర్కొంటున్నాయి.



- సామంతుడితోపాటు యుద్ధాల్లో పాల్గొన్న ప్రోలరాజు సేవలకు మెచ్చి మొదటి సోమేశ్వరుడు అనుమకొండ విషయాన్ని వంశపారంపర్య హక్కులతో సామంత ప్రభువుగా గుర్తించాడు.

### రెండో బేతరాజు

- మొదటి ప్రోలరాజు కుమారుడు.
- ఇతని బిరుదులు విక్రమ చక్ర, చలమర్తి గండ, త్రిభువన మల్ల
- కళ్యాణి చాళుక్య 6వ విక్రమాదిత్యుడికి సామంతుడు
- అనుమకొండలో బేతేశ్వరాలయం అనే శివాలయాన్ని నిర్మించాడు.
- అనుమకొండలో శివపురం నిర్మించి దాన్ని కాలాముఖ శైవముని రామేశ్వర పండితుడికి దానం ఇచ్చాడు
- అతను వేయించిన కాజీపేట శాసనం అతని పరిపాలన గురించి తెలుపుతుంది.

### దుర్గరాజు

- ఇతను రెండో బేతరాజు కుమారుడు.
- ఇతను జారీ చేసిన శాసనం కాజీపేట దుర్గ శాసనం.
- ఈ శాసనం మొదటి ప్రోలరాజు జీవితాన్ని, అతని విజయాలను వివరిస్తుంది.

### రెండో ప్రోలరాజు

- తొలి కాకతీయుల్లో సుప్రసిద్ధుడు. క్రీ.శ. 1116 నుంచి 1157 వరకు అన్న దుర్గరాజు తర్వాత సింహాసనాన్ని అధిష్టించి పాలించాడు.
- కళ్యాణి చాలుక్య తైలపుడిని ఓడించాడు.
- కళ్యాణి చాళుక్యుల ప్రాచుర్యానికి అడ్డుకట్టవేసి కాకతీయులను ఒక బలోపేతమైన శక్తిగా తీర్చిదిద్దాడు.
- రెండో ప్రోలరాజు గురించి తెలిపే శాసనం అనుమకొండ శాసనం.
- ఇతను జారీ చేసిన శాసనాలు శనిగరం శాసనం, పద్మాక్షి ఆలయ శాసనం.
- రెండో ప్రోలరాజు అనుమకొండలో నిర్మించిన ఆలయాలు ప్రసన్న కేశవాలయం, పద్మాక్షి ఆలయం.

### రుద్రదేవుడు

- ఇతని పాలనా కాలం 1158 నుంచి 1195 వరకు.
- రెండో ప్రోలరాజు కుమారుడు. స్వతంత్ర కాకతీయరాజుల్లో రుద్రదేవుడు ప్రథముడు.
- 1158 నుంచి 1162 వరకు కళ్యాణి చాళుక్యులకు సామంతుడిగా వ్యవహరించాడు. అతడు 1163లో స్వతంత్రం ప్రకటించుకున్నాడు.
- కాకతీయ సామ్రాజ్య నిజ వ్యవస్థాపకుడు. ఇతడు వేయించిన అనుమకొండ శాసనం రుద్రదేవుడి సైనిక విజయాలను గురించి తెలుపుతుంది.
- ఇతని బిరుదులు విద్యాభూషణ, దాయగజకేసరి.
- దాయగజకేసరి బిరుదు పేరిట నాణేలను ముద్రించాడు.
- ఇతను స్వయంగా కవి. సంస్కృతంలో నీతిసారం అనే గ్రంథాన్ని రంచించాడు.
- 1195లో యాదవరాజు జైతుగితో జరిగిన యుద్ధంలో రుద్రదేవుడు మరణించాడు. ఈ విషయాన్ని హేమాద్రి వ్రతఖండ గ్రంథం తెలుపుతుంది.

### మహాదేవుడు

- రెండోప్రోలరాజు కుమారుడు. రుద్రదేవుడి పెద్ద తమ్ముడు. ఇతని పరిపాలనా కాలం 1195 – 1198.
- ఇతడు ప్రతీకారం తీర్చుకోవడానికి యాదవ రాజ్యంపై దండెత్తగా యాదవరాజు మహాదేవుడిని సంహరించి అతని కుమారుడైన గణపతి దేవుడిని బంధించాడు.
- మహాదేవుడి సేనాపతి – రేచర్ల రుద్రుడు

### గణపతి దేవుడు

- ఇతని పాలనా కాలం 1199–1262
- కాకతీయుల్లో అత్యంత పరాక్రమ శీలి. తల్లిదండ్రులు బయ్యాంబ, మహాదేవుడు.
- గణపతిదేవుడు తెలుగు మాట్లాడే ప్రజలందరినీ ఏకం చేశాడు. ఇతని హయాంలో తెలంగాణతో పాటు ఆంధ్ర ప్రాంతం అంతా కాకతీయుల పాలన కిందకు వచ్చింది.
- గణపతి దేవుడు బంధీగా ఉన్న సమయంలో రేచర్ల రుద్రుడు కాకతీయ రాజ్యాన్ని సంరక్షించి, బంధవిముక్తుడయ్యాక గణపతి దేవుడికి అప్పగించాడు.
- రేచర్ల రుద్రుడికి గణపతి దేవుడు కాకతీయ రాజ్య స్థాపనాచార్య అనే బిరుదునిచ్చాడు.
- గణపతి దేవుని కాలంలో సేనాని – రేచర్ల రుద్రుడు
- గజ దళాధిపతి – జాయపసేనాని
- రథ దళాధిపతి – గంగయ్య సాహిణి

### సమకాలీన రాజులు

- జైతుగి
- సింఘన
- కృష్ణుడు
- మహాదేవుడు
- రామచంద్రదేవుడు
- శంకరదేవుడు
- హరపాలదేవుడు
- రెండో వీరబల్లాలుడు
- రెండో నరసింహుడు
- మూడో నరసింహుడు

**మూడో బల్లాలుడు**

- ఇతని కాలంలో కాకతీయ సామ్రాజ్యాన్ని విస్తరించి 63 సంవత్సరాలు దిగ్విజయంగా పరిపాలించాడు.

### దండయాత్రలు

- మల్యాల అనే కాకతీయ సేనాని నాయకత్వంలో దివిసీమపై దండెత్తి చోడరాజైన పిన్న మచోడుడిని జయించాడు.
- పిన్నమచోడుడి కుమారుడైన జాయపసేనానిని తన గజసాహిణిగా నియమించుకున్నాడు.
- చందోలులపై దండెత్తి రాజైన పృథ్వీశ్వరుడిని వధించి పృథ్వీశ్వర శిర కందూక క్రీడా వినోద అనే బిరుదును పొందాడు.
- మనుమసిద్ధిని అక్కన, బయ్యన్నలు ఓడించి అధికారం నుంచి తొలగించగా గణపతిదేవుని సాయం మనుమసిద్ధి కోరాడు.
- సామంత భోజుని నాయకుల్లో కాకతీయ సైన్యం నెల్లూరుపై దాడిచేసి అక్కన్న, బయ్యన్నలను సంహరించి, మనుమసిద్ధిని నెల్లూరు సింహాసనంపై కూర్చోబెట్టారు. దీనికి ప్రతిఫలంగా మనుమసిద్ధి నుంచి మోటుపల్లి ఓడరేవును పొందాడు.
- పాండ్యరాజైన మొదటి జటావర్మ సుందర పాండ్యుడు నెల్లూరుపై దాడి చేయగా మనుమసిద్ధి గణపతిదేవుని సాయం కోరాడు.
- తదుపరి పాండ్యులకు – నెల్లూరు చోడులు, కాకతీయులకు మధ్య జరిగిన ముత్తుకూరు యుద్ధంలో రెండవ మనుమసిద్ధి మరణించగా, గణపతిదేవుడు ఓడిపోయి రాజకీయ రంగం నుంచి నిష్క్రమించాడు.
- 1254లో రాజధానిని అనుమకొండ నుంచి వరంగల్‌కు మార్చాడు.
- జారీ చేసిన శాసనం: మోటుపల్లి అభయ వర్తక శాసనం

### రుద్రమదేవి

- 1262 నుంచి 1289వరకు పరిపాలించింది.
- రుద్రమదేవి బిరుదులు రుద్రదేవ మహారాజు, రాయగజకేసరి.
- ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాన్ని పరిపాలించిన ఏకైక మహిళ

### రుద్రమదేవి సేనానులు

కాయస్థ జన్నిగదేవుడు
రేచర్ల ప్రసాదిత్యుడు
గోనా గన్నారెడ్డి

- రుద్రమదేవి సింహాసనం అధిష్టించడానికి సహకరించిన ఆమె సేనాని రేచర్ల ప్రసాదిత్యుడు. ఇతని బిరుదులు కాకతీయ రాజ్య స్థాపనాచార్య–2, రాయపిత మహాంక.
- ప్రతాప చరిత్రను అనుసరించి రుద్రమదేవి సవతి సోదరులైన హరిహర, మురారి దేవుళ్లు రుద్రమదేవిపై తిరుగుబాటు చేయగా జన్నిగదేవుని సహాయంతో తిరుగుబాటును అణచివేసింది.
- రుద్రమదేవి కాలంలో యాదవరాజు మహాదేవుడు ఓరుగల్లుపై దాడి చేయగా రుద్రమదేవి స్వయంగా మహాదేవుడితో పోరాడి విజయం సాధించింది.
- రుద్రమదేవిపై కాయస్థ అంబదేవుడు తిరుగుబాటును లేవదీశాడు.
- కాయస్థ అంబదేవుడు చందుపట్ల శాసనం ప్రకారం తిరుగుబాటును అణచివేయడానికి వెళ్లిన రుద్రమదేవి, ఆమె సేనాని మల్లికార్జున నాయకున్ని అంబదేవుడు సంహరించాడు.
- రుద్రమదేవి పాలనా కాలంలో ఇటలీ యాత్రికుడైన మార్కోపోలో కాకతీయ రాజ్యాన్ని దర్శించాడు.

### రెండో ప్రతాపరుద్రుడు

- అంబదేవుని తిరుగుబాటుకు ముందే రుద్రమదేవి తన వారసుడిగా ప్రతాపరుద్రుడిని ప్రకటించింది.
- 1290లో రాజ్యభారాన్ని స్వీకరించిన ప్రతాపరుద్రుడు రెండు ప్రధాన లక్ష్యాలతో పాలన ప్రారంభించాడు.

1) అంబదేవుడి తిరుగుబాటు ఫలితంగా కాకతీయ రాజ్యానికి, తన కుటుంబానికి ఏర్పడిన ప్రమాదాన్ని రూపుమాపడం.
3) పరరాజుల దాడుల నుంచి కాకతీయ రాజ్యాన్ని పరిరక్షించడం.

- ఇందుకు సైన్యాన్ని పునర్వ్యవస్థీకరించాడు. నాయంకర విధానాన్ని అమలు చేశాడు.
- 1291లో త్రిపురాంతకంపై దాడిచేసి విజయం సాధించినట్లు ఇందులూరి అన్నయ్య వేయించిన శాసనం తెలియజేస్తుంది.
- ఇతని కాలంలోనే తురుష్కులు 8సార్లు దండయాత్ర చేశారు.

**1303లో మొదటి దండయాత్ర :** అల్లావుద్దీన్ ఖిల్జీ మాలిక్ ఫకృద్దీన్ జునా నాయకత్వంలో సైన్యాన్ని బెంగాల్ మీదుగా ఓరుగల్లు పైకి పంపాడు. ఈ దండయాత్రను ప్రతాపరుద్రుడు తిప్పి కొట్టాడు.

**1309 రెండో దండయాత్ర**

- అల్లావుద్దీన్ ఖిల్జీ సేనాని మాలిక్ కపూర్ వరంగల్‌పై దాడి చేసి ప్రతాపరుద్రుడిని ఓడించాడు. దాంతో ప్రతాపరుద్రుడు మాలిక్‌కపూర్‌తో సంధి చేసుకొని కప్పం కట్టడానికి అంగీకరించాడు.

**1310లో మూడోదాడి:** ముబారక్ ఖిల్జీ ఖుస్రూల్ ఖాన్ నాయకత్వంలో వరంగల్‌పై దాడి చేశారు.

**1322లో నాలుగో దండయాత్ర**

- ఘియాజుద్దీన్ కాలంలో అతని కుమారుడు జునాఖాన్ మొదటిసారి వరంగల్‌పై దాడి చేశాడు.

**1323లో ఐదో దండయాత్ర**

- జునాఖాన్ రెండోసారి మళ్లీ వరంగల్‌పై దాడి చేసి ప్రతాపరుద్రుడిని ఓడించాడు.
- వరంగల్‌ను పతనం చేసి వరంగల్ పేరును సుల్తాన్‌పూర్‌గా మార్చాడు.
- ఈ దండయాత్రలో ప్రతాపరుద్రుడిని బంధించి ఢిల్లీకి తీసుకువెళుతుండగా నర్మదా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని విలాస తామ్రశాసనం, కలువచేరు శాసనాలు తెలియజేస్తున్నాయి.
- అంతటితో కాకతీయుల వంశం అంతమైంది.

నిపుణ విద్య, ఉద్యోగ సమాచారం

## డీటీయూలో...

**ఢిల్లీ టెక్నలాజికల్ యూనివర్సిటీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 158
- పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్
- విభాగాలు: డిజైన్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, ఎకనామిక్స్, మేనేజ్‌మెంట్, బయోటెక్నాలజీ, మెకానికల్ ఇంజినీరింగ్, సీఎస్ఈ
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 14
- వెబ్‌సైట్: www.dtu.ac.in

## నిట్‌లో...

**కురుక్షేత్రలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 77
- పోస్టులు: అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ (గ్రేడ్ 1, 2)
- విభాగాలు: సీఎస్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఈసీఈ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 25
- వెబ్‌సైట్: https://nitkkr.ac.in

## ఆర్ఎఫ్‌సీఎల్ లో..

**రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్)కు చెందిన నోయిడాలోని కార్పొరేట్ ఆఫీస్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 2
- పోస్టులు: చీఫ్ మేనేజర్, సీనియర్ మేనేజర్
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 25
- వెబ్‌సైట్: https://www.rfcl.co.in/careers2.php

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ.. పీఈసెట్, గ్రూప్స్.. పాలిటీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఉద్వేగాత్మక ప్రజ్ఞా వివరణలో మిశ్రమ నమూనాను వివరించినవారు?

టెట్ ప్రత్యేకం
పెడగాగి

**మార్చి 23వ తేదీ తరువాయి**

51. బోధన సిద్ధాంతం అనే ఆవిష్కరణ అభ్యసనం తెలిపినది?
1) బండూర 2) పెస్టాలజీ
3) జాన్‌డ్యూయి 4) బ్రూనర్

52. నర్సరీ విద్యా విధాన రూపకర్త?
1) ఫ్రోబెల్ 2) హెర్బర్ట్
3) జాన్‌డ్యూయి 4) స్కిన్నర్

53. ఉద్వేగ ప్రజ్ఞను మొదటిసారి పరిచయం చేసినది?
1) వెయిన్ లియోన్ పెయిన్
2) జాన్ మేయర్
3) డేనియల్ గోల్‌మన్
4) గార్ట్‌నర్

54. బహుళ ప్రజ్ఞను వివరించినది?
1) థార్న్‌డైక్ 2) గాగ్నె
3) కోల్‌మన్ 4) గార్ట్‌నర్

55. ప్రజ్ఞ రకాలను తెలిపినవారు?
1) గార్ట్‌నర్ 2) థార్న్‌డైక్
3) గాగ్నె 4) పై అందరు

56. యాంత్రిక, అమూర్త, సాంఘిక ప్రజ్ఞను తెలిపినవారు?
1) గార్ట్‌నర్ 2) థార్న్‌డైక్
3) గాగ్నె 4) గోల్‌మన్

57. అనిర్దేశిక విధానాన్ని అభివృద్ధిపరిచిన వారిలో ముఖ్యుడు?
1) కోహ్లర్ 2) కార్ల్ రోజర్స్
3) ఉడ్‌వర్త్ 4) విలియం జేమ్స్

58. వాసిలిపై బ్రిడ్స్ అనే సైకాలజిస్ట్ ఉద్వేగ ప్రజ్ఞలో ఏ నమూనాను తెలిపాడు?
1) మిశ్రమ నమూనా
2) సామర్థ్య నమూనా
3) స్వరూప నమూనా
4) లక్షణ నమూనా

59. అంతర్ వర్తనులు, బహిర్ వర్తనులు అనే భావన ఇచ్చినవారు?
1) కార్ల్ యంగ్ 2) కార్ల్ రోజర్స్
3) లెవిన్ 4) ఏంజల్

60. ప్రైవేటు భాష, అంతర్గత భాషలను తెలిపినవారెవరు?
1) ఛామ్‌స్కీ 2) వైగోట్‌స్కీ
3) పెపిన్‌స్కీ 4) సీషోర్

61. బలమైన అనువంశిక వాది?
1) వాట్సన్ 2) బాగ్లే
3) పియర్‌సన్ 4) గాల్టన్

62. కింది వారిలో పరిసర వాది కానివారు?
1) పియర్‌సన్ 2) వాట్సన్
3) బాగ్లే 4) గోర్డన్

63. సాంఘిక సాంస్కృతిక (జ్ఞాన నిర్మాణ) సిద్ధాంతాన్ని తెలిపినవారెవరు?
1) గాల్టన్ 2) వైగోట్‌స్కీ
3) కోహ్లర్ 4) లివిన్‌స్టన్

64. సార్వత్రిక వ్యాకరణ సిద్ధాంతాన్ని తెలిపినవారు?
1) వైగోట్‌స్కీ 2) కార్ల్‌రోజర్స్
3) ఛామ్‌స్కీ 4) ఎరిక్‌సన్

65. కన్జర్వేషన్, ఏకమితి లాంటి భావనలను వివరించినవారు?
1) కోల్‌బర్గ్ 2) పీయాజే
3) గోల్‌మన్ 4) వైగోట్‌స్కీ

66. సాంఘిక ప్రవర్తనను ఏకాంత, సమాంతర, సహకార క్రీడల ద్వారా వివరించినవారు?
1) జర్సిల్ట్ 2) లివిన్‌స్టన్
3) సీషోర్ 4) సోరెన్‌సన్

67. మానవ వికాస దశలను పది దశలుగా తెలిపినవారు?
1) ఎరిక్‌సన్ 2) ఎలిజబెత్ హర్లాక్
3) స్టాన్లీహాల్ 4) పీయాజే

68. పిల్లలపై తొలిసారి ప్రయోగాలు చేసిన శిశు మనో విజ్ఞాన శాస్త్ర పితామహుడు?
1) స్టాన్లీహాల్ 2) సీఎల్ హాల్
3) గత్రి 4) ఊంట్

69. కార్యకరణ వాదానికి మూల పురుషుడు?
1) జాన్‌డ్యూయి 2) విలియం జేమ్స్
3) ఊంట్ 4) ఎవరూ కాదు

70. కింది వారిలో కార్యకరణ వాది?
1) విలియం జేమ్స్, టిష్నర్
2) టిష్నర్, ఉడ్‌వర్త్
3) విలియం జేమ్స్, టిష్నర్
4) టిష్నర్, ఏంజిల్

71. కింది వాటిలో సంరచన వాది కానివారు?
1) హర్వేకార్ 2) ఊంట్
3) టిష్నర్ 4) ఎవరూ కాదు

72. మంద బుద్ధులకు ప్రత్యేక బోధనా విధానాలను మొదటిసారి సూచించినవారు?
1) అగస్టీన్ 2) మాంటిస్సోరి
3) ఫ్రోబెల్ 4) పీయాజే

73. భాషలో దశలను తెలిపినవారు?
1) జర్సిల్ట్ 2) సీషోర్
3) ఛామ్‌స్కీ 4) ఎవరూ కాదు

74. ఉద్వేగాత్మక ప్రజ్ఞా వివరణలో మిశ్రమ నమూనాను వివరించినవారు?
1) మేయర్ 2) సలోవే
3) పై ఇద్దరు 4) గోల్‌మన్

75. 'శిశువు వికాసంలో చదర నమూనా' (ప్లేన్ ఆఫ్ డెవలప్‌మెంట్)ను తెలిపినవారు?
1) ఫ్రోబెల్ 2) స్టాన్లీహాల్
3) మాంటిస్సోరి
4) ఎలిజబెత్ హర్లాక్

76. శిశువుల్లో ఉద్వేగ వికాసాన్ని వివరించినవారు?
1) క్యాథరిన్ బ్రిడ్జెస్
2) గోల్‌మన్
3) మేయర్
4) ఎలిజబెత్ హర్లాక్

77. ఉద్వేగాలకు మూలం సహజాతాలే అని 'ప్రయోజనత వాదం' అనే సిద్ధాంతంలో వివరించినవారెవరు?
1) జాన్‌లాక్ 2) శాండీఫర్డ్
3) గిల్‌ఫర్డ్ 4) మెక్‌డొగల్

78. కింది వారిలో అనువంశిక వాది కానివారెవరు?
1) కల్లికాక్ 2) పియర్‌సన్
3) గాల్టన్ 4) ఎవరూ కాదు

79. నైతిక వికాస సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టినవారు?
1) పీయాజే 2) కోల్‌మన్
3) గోల్‌మన్ 4) కోల్‌బర్గ్

80. వైయక్తిక భేదాలపై తొలిసారి ప్రయోగాలు చేసనవారు?
1) గాల్టన్ 2) సీఎల్ హాల్
3) థార్న్‌డైక్ 4) సోక్రటీస్

81. స్టాన్‌ఫర్డ్ బినే పరీక్ష మాపని రూపకర్త?
1) బినే 2) స్టెర్న్
3) టెర్మన్ 4) ఎవరూ కాదు

82. సహజ సామర్థ్యాల అధ్యయనానికి మూల పురుషుడు?
1) స్టాన్లీహాల్ 2) గాల్టన్
3) సీఎల్ హాల్ 4) బినే

83. సృజనాత్మకత అనే అంశానికి సంబంధం గల సైకాలజిస్ట్?
1) గిల్‌ఫర్డ్ 2) వల్లాస్
3) స్మిత్ 4) పై అందరూ

84. సృజనాత్మకతకు, ఆలోచనకు మధ్యగల సంబంధాన్ని తెలిపినవారు?
1) గిల్‌ఫర్డ్ 2) స్మిత్
3) వల్లాస్ 4) ఎవరూ కాదు

85. సృజనాత్మకతలో దశలను తెలిపిన వ్యక్తి?
1) వల్లాస్ 2) స్మిత్
3) పై ఇద్దరు 4) పోర్టర్

86. వ్యక్తి చిత్త వృత్తికి శరీరంలో విడుదలయ్యే రసాలకు సంబంధం ఉందని చెప్పినవారెవరు?
1) అరిస్టాటిల్ 2) ఆల్‌పోర్ట్
3) హిప్పోక్రటిస్ 4) కాటిల్

87. ప్రాథమిక, మాధ్యమిక, ద్వితీయ లక్షణాల ద్వారా మూర్తిమత్వాన్ని వివరించినవారు?
1) కాటిల్ 2) ఆల్‌పోర్ట్
3) ఇజంక్‌షే 4) ఎరిక్‌సన్

88. కింది వారిలో లక్షణాంశ సిద్ధాంతకర్త కానివారు?
1) కాటిల్ 2) ఆల్‌పోర్ట్
3) పై ఇద్దరు 4) యంగ్

89. కింది వారిలో ప్రక్షేపక పరీక్ష వివరించనివారు?
1) రోషాక్ 2) ముర్రే
3) మొర్గాన్ 4) మోరినో

90. తుల్య ప్రత్యక్ష విరామాల మాపని పద్ధతి ప్రవేశపెట్టినవారు?
1) థర్‌స్టన్ 2) కాటిన్
3) యంగ్ 4) గట్‌మన్

91. నిర్ధారణ మాపనులు (రేటింగ్ స్కేల్స్)ను మొదటిసారి రూపొందించినవారు?
1) బుగార్డస్ 2) గట్‌యన్
3) థర్‌స్టన్ 4) లైకర్ట్

92. సాంఘిక అంతర మాపని సూచించినవారు?
1) గట్‌మన్ 2) బుగార్డస్
3) థార్న్‌డైక్ 4) లైకర్ట్



93. అభిరుచి మాపనులను రిక్రియేషన్ పరీక్షల (ఉల్లాస పరీక్షలు) రూపంలో మొదటిసారి వివరించినవారు?
1) షేన్ 2) స్టాన్లీహాల్
3) కూడర్ 4) ఎవరూ కాదు

94. కుంఠనాన్ని నిర్వచించినవారు?
1) కోల్‌మన్ 2) కరోర్
3) గుడ్ 4) పై అందరూ

95. కింది వారిలో వైఖరి మాపనులతో సంబంధం లేనివారు?
1) థర్‌స్టన్ 2) గట్‌మన్
3) లైకర్ట్ 4) స్ట్రాంగ్

96. మరమ్మతు యంత్రాలను (రక్షక తంత్రాలు) తెలిపినవారు?
1) ఎనా ఫ్రైయిడ్
2) సిగ్మండ్ ఫ్రాయిడ్
3) పై ఇద్దరు
4) కర్ట్ లెవిన్

97. సంఘర్షణను నిర్వచించినవారు?
1) డగ్లస్ 2) లెవిన్
3) 1, 4 4) హలండ్

98. సంఘర్షణ రకాలను తెలిపినవారు?
1) డగ్లస్ 2) లెవిన్
3) హలండ్ 4) 1, 3

99. తార, ఏకాకి అనే పదాలను వివరించినవారు?
1) గాల్టన్ 2) ఊంట్
3) ఫ్రాయిడ్ 4) మోరినో

100. పరిశీలనాత్మక అభ్యసనంతో సంబంధం లేనివారు?
1) మిల్లర్ 2) బండూర
3) బ్రూనర్ 4) డీలార్ట్

101. సాంఘిక సాంస్కృతిక సిద్ధాంతం చెప్పినవారు?
1) కార్ల్ రోజర్స్
2) అబ్రహం మాస్లో
3) ఛామ్‌స్కీ 4) ఎవరూ కాదు

102. నిబంధనాన్ని నిర్వచించినవారెవరు?
1) పావ్‌లోవ్ 2) థార్న్‌డైక్
3) డ్రైవర్ 4) గేట్స్

103. సర్దుబాటును నిర్వచించినవారు?
1) గేట్స్ 2) జర్సిల్ట్
3) పై ఇద్దరు 4) శరిఫ్

104. కృత్య నిర్వహణలో వ్యక్తి చూపించే ఉత్సాహమే ప్రేరణ అన్నవారు?
1) డెస్సికో 2) మాస్లో
3) పై ఇద్దరు 4) మెక్లిలాండ్

105. నేడు నేను ఈ స్థితిలో ఉండటానికి కారణం ఎలా ఉండాలని నిన్ననే ఆలోచించుకొని ఉండటం అని సాధన ప్రేరణను గురించి వ్యాఖ్యానించినవారు?
1) మెక్లిలాండ్ 2) అట్కిన్సన్
3) పై ఇద్దరు 4) మెకైవర్

106. శాస్త్రీయ నిబంధనను తెలిపినవారు?
1) పావ్‌లోవ్ 2) వాట్సన్
3) పై ఇద్దరు 4) ఎవరూ కాదు

107. నిబంధిత ఉద్దీపన సిద్ధాంతం తెలిపినది?
1) పావ్‌లోవ్ 2) వాట్సన్
3) పై ఇద్దరు 4) స్కిన్నర్

108. ఎవరి సిద్ధాంతాన్ని R-సిద్ధాంతంగా చెప్తారు?
1) వాట్సన్ 2) స్కిన్నర్
3) పావ్‌లోవ్ 4) కోహ్లర్

109. S-R-సిద్ధాంత కర్త?
1) పావ్‌లోవ్ 2) వాట్సన్
3) థార్న్‌డైక్ 4) స్కిన్నర్

110. కింది వారిలో S-సిద్ధాంత కర్త?
1) పావ్‌లోవ్ 2) స్కిన్నర్
3) వాట్సన్ 4) 1, 3

111. గెస్సెల్ అబ్జర్వేషన్ డోమ్ ఏ పరిశీలన కిందికి వస్తుంది?
1. సంచరిత పరిశీలన
2. సహజ పరిశీలన
3. అసంచరిత పరిశీలన
4. అసమజ పరిశీలన

112. ప్రశ్నించే వారిని కింది వాటిలో ఏమంటారు?
1. పరిపుచ్ఛితుడు 2. పరిపుచ్ఛకుడు
3. 1, 2 4. ఏదీకాదు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 51.4 | 52.1 | 53.1 | 54. 4 |
| 55.4 | 56.2 | 57.2 | 58. 4 |
| 59.1 | 60.2 | 61.4 | 62. 1 |
| 63.2 | 64.3 | 65.2 | 66.1 |
| 67.2 | 68.1 | 69.2 | 70.3 |
| 71.1 | 72.2 | 73.2 | 74.3 |
| 75.3 | 76.2 | 77.4 | 78.1 |
| 79.4 | 80.1 | 81.3 | 82.3 |
| 83.4 | 84.1 | 85.4 | 86.3 |
| 87.2 | 88.3 | 89.4 | 90.1 |
| 91.4 | 92.2 | 93.2 | 94.4 |
| 95.4 | 96. 2 | 97.4 | 98.2 |
| 99.4 | 100.3 | 101.4 | 102.1 |
| 103.3 | 104.1 | 105.4 | 106.3 |
| 107.3 | 108.2 | 109.3 | 110.4 |
| 111. 4 | 112. 2 | | |


**పంతులు మధుబాబు**
సీనియర్ సైకాలజీ ఫ్యాకల్టీ, రామయ్య కాంపిటేటివ్ కోచింగ్ సెంటర్, హైదరాబాద్


